నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

శనివారం 2 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 2, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD
పేజీలు PAGES : 8




మంచిర్యాలలో స్ట్రాంగ్ రూం వద్ద పోలీసుల బందోబస్తు

**10 నియోజకవర్గాల్లో నమోదైన పోలింగ్ శాతం..**

| | |
|---|---|
| ఆదిలాబాద్ | 79.86 |
| బోథ్ | 82.86 |
| చెన్నూర్ | 79.97 |
| బెల్లంపల్లి | 81.19 |
| మంచిర్యాల | 69.06 |
| ఖానాపూర్ | 77.46 |
| ముథోల్ | 80.54 |
| నిర్మల్ | 76.66 |
| ఆసిఫాబాద్ | 80.97 |
| సిర్పూర్ | 81.89 |



**మంచిర్యాలలో అత్యల్పం..**

# బోథ్‌లో అత్యధికం..

## ఇదీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతం

.. మధ్యపేజీలో

- బోథ్‌లో 82.86.. మంచిర్యాలలో 69.06 పర్సెంటేజ్
- సమయం ముగిసినా కేంద్రాల్లో నిల్చున్న వారికి ఓటేసే అవకాశం
- స్ట్రాంగ్ రూములకు చేరిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు
- ఆయాచోట్ల భారీ పోలీసు బందోబస్తు
- 3న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- గెలుపుపై ఎవరి అంచనాలు వారివే..
- ఓటింగ్ సరళిపై కార్యకర్తలతో చర్చ

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో** అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా, బోథ్ నియోజకవర్గంలో అత్యధికంగా 82.86 శాతం, మంచిర్యాలలో అత్యల్పంగా 69.06 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా ప్రక్రియ కొనసాగగా, ఆ లోపు కేంద్రాల్లో ఉన్న వారందరికీ యంత్రాంగం ఓటేసే అవకాశం కల్పించడంతో పర్సంటేజ్ పెరిగింది. చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నది. ఇక ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు స్ట్రాంగ్ రూముల్లోకి చేర్చి.. సీల్ చేసింది. ఆయాచోట్ల పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. 3వ తేదీన ఓట్లు లెక్కించనుండగా, విజేతలెవరో తేలిపోనున్నది. ఇక గెలుపుపై ఎవరి అంచనాల్లో వారు ఉండగా, పోలింగ్ సరళిపై క్యాడర్ లెక్కలేసుకుంటున్నది. మండలాలు, గ్రామాల వారీగా వచ్చే లీడ్‌పై చర్చించుకుంటున్నది.

*- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)*


దండేపల్లి : గూడంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో భక్తులు

## వైభవంగా కార్తీక బహుళ చవితి

- గూడెంలో భక్తులరద్దీ
- గోదావరిలో కార్తీక దీపాలు వదిలి పూజలు
- సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

..8లో

# కోడ్ వేళ.. 'కోట్ల' కట్టడి

.. మధ్యపేజీలో

## ఎన్నికల అక్రమార్కులను వెంటాడిన పోలీసులు, అధికారులు



సిర్పూర్(టీ) లో పోలీసులకు పట్టుబడ్డ నగదు (ఫైల్)

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో విస్తృత తనిఖీలు
- నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్టకు చర్యలు
- చెక్‌పోస్టులు, తనిఖీలతో ప్రలోభాలపై నిఘా
- రూ.9,09,31,932 పట్టివేత
- రూ. 3,22,51,011 విలువైన మద్యం స్వాధీనం

**రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల** నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆయా పార్టీల అభ్యర్థుల ప్రలోభాల పర్వంపై పోలీస్, అధికార యంత్రాంగం పూర్తి నిఘా పెట్టింది. సమస్యాత్మక కేంద్రాలపై ఫోకస్ పెడుతూనే కట్టుదిట్టమైన వ్యూహంతో ముందుకెళ్లింది. ఆయా జిల్లాల పరిధిలో ప్రత్యేక చెక్‌పోస్టులు, టీంలు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టింది. పెద్ద ఎత్తున నగదు, మద్యం, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకుంది. కాగా, మొత్తంగా రూ. 9,09,31,932, రూ. 3,22,51,011 విలువైన మద్యం పట్టుకుంది. దీంతో పాటు పలువురిపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకుంది. ఈ క్రమంలో పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ప్రజానీకం ఊపిరి పీల్చుకున్నది.

*- కుమ్రం భీం ఆసిఫాబాద్(నమస్తే తెలంగాణ)/మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 1*